క్లుప్తంగా

అయోధ్య తలంబ్రాల పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం ట్రస్టు నుంచి వచ్చిన అయోధ్య రామ మందిర తలంబ్రాలు రాములోరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ముత్తిరెడ్డి కుంటలో ఇంటింటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యాదగిరి, సభ్యులు కంటమని రాజశేఖర్, సరికొండ ప్రీతం రాజు, బెజ్జం నాగరాజు, చిట్ల శ్రీనివాస్, తాళ్ల వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : పీఆర్‌టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆ సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు కేతావత్ మూనా, తిరుమల్‌రావులు ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు శ్రీనివాసరావు, లక్ష్మీనర్సయ్య, సిరాజుల్‌హుస్సేన్, అనీల్, జనార్దన్, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణయ్య, మల్లయ్య, పర్వీన్, మాధవి పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

డిండి : ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నాలుగో తరగతి చదివే విద్యార్థులు గురుకుల(బాలికల) పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశానికి ఈనెల 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

అనుమతులు లేకుండా నిర్మించిన చర్చిని తొలగించాలి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ అనుమతి లేకుండా అక్రమంగా నిర్మించిన చర్చి నిర్మాణాన్ని తొలగించాలని కొల్‌ముంతలపహాడ్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పంచాయతీ అధికారులను డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనుమతులు లేకుండా చర్చి నిర్మాణం చేపట్టారని ఆయన ఆరోపించారు. తక్షణమే అధికారులు స్పందించి అనుమతులు లేకుండా నిర్మించిన చర్చిని తొలగించాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

డిండి : మండల కేంద్రానికి చెందిన కటికర్ల సవారి ఇటీవల మృతి చెందాడు. మంగళవారం డిండి పట్టణ శివపార్వతి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మృతుడి భార్య కటికర్ల వెంకమ్మకు రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థికసాయం అందజేసిన వారిలో ఆ సంఘం అధ్యక్షుడు శ్రీను, కాశన్న, శ్రీను, లక్ష్మణ్,సాయిబాబా, సైదులు, సందీప్, అంజి తదితరులున్నారు.

వేణుగోపాలస్వామికి వైభవంగా పల్లకీసేవ



స్వామివారికి పల్లకీసేవ నిర్వహిస్తున్న పూజారులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి మంగళవారం తిరుప్పావడి, పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని, స్వామివారిని తులసి, పూలమాలలతో అలంకరించారు. శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజలు చేశారు. తిరుప్పావై సేవాకాలాన్ని మహిళా భక్తులు వీనుల విందుగా పాడారు. మంగళాశాసనం, నీరాజన మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేరులైన రుక్మిణి సత్యభామ సమేతుడై వేణుగోపాలస్వామి వారిని పల్లకీ సేవతో ఆలయ ప్రదక్షిణ గావించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, అధికారులు, ధర్మకర్తలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్



మిర్యాలగూడ : ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్



త్రిపురారం : నీలాయిగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ పాండమ్మ

మిర్యాలగూడ : అర్హులైన ప్రతి పేదవారికి ఆరు గ్యారంటీ పథకాలు అందించేందుకే ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) తెలిపారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో, దామరచర్ల మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, దామరచర్ల ఎంపీపీ నందినిరవితేజ, ఎంపీడీఓలు జ్యోతిలక్ష్మీ, మూర్తి, సర్పంచ్ నవ్య, నాయకులు స్కైలాబ్‌నాయక్, బెజ్జం సాయి, గాయం ఉపేందర్‌రెడ్డి, సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం, ఆమనగల్లు గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎంపీపీ పుట్టల సునీతతో కలిసి ప్రజల నుంచి అభయహస్తం గ్యారంటీ దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కరుణాకర్ రెడ్డి, ఝాన్సీప్రవీణ్, ఎంపీటీసీ వీరయ్య, ఉప సర్పంచ్‌లు కరుణాకర్, నగేష్, ఎంపీడీఓజానయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, డీటీ నిర్మలాదేవి, ఆర్ఐ మహేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బూరుగు రమేష్ తదితరులు ఉన్నారు.

అడవిదేవులపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఏడుకొండలు, సింగన్న, ఎంపీఓ లలిత, ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ, టి. యడవెల్లి సైదయ్య, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

హాలియా : అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు అందజేస్తామని మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీఓ లక్ష్మి అన్నారు. మంగళవారం అనుముల మండలంలోని చింతగూడెం, రామడుగు, పేరూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శంకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు మజ్జిగపు వెంకట్రామ్‌రెడ్డి, లింగమ్మ, సుధారాణి నాగరాజు, ఆర్ఐ శంకర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పెద్దబావితండా, గట్టుమీదితండా, ధన్సింగ్‌తండా, యల్లాపురతండాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన మండల ప్రత్యేక అధికారి రవీందర్ ఆధ్వర్యంలో దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ ఖాజా అస్గర్ ఆలీ, ఎంపీఓ పద్మ, సర్పంచ్‌లు జయరాంనాయక్, బిక్షానాయక్ పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోన వస్త్రాం తండా, నీలాయి గూడెం, బాబుసాయి పేట, కంపాలపల్లి గ్రామంలో అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీలు కలిసి ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, వెంకటాచారి, ఆర్ఐ సైదులు, ఎంపీఎ బిక్షరాజ్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని నందికొండ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్ వీరారెడ్డి అన్నారు. గళవారం పైలాన్‌కాలనీలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో దరఖాస్తుదారులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో టీం లీడర్ ఎన్ఎస్‌పీ డీఈ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు నిమ్మల ఇందిర, రమేశ్, గుజ్జల కొండలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామ సభలు

చింతపల్లి : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని చాకలిశేరిపల్లి, గొల్లపల్లి, కిష్టరాయినిపల్లి, గడియగౌరారం గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది. కిష్టరాయినిపల్లిలో 582, గొల్లపల్లిలో310, గడియగౌరారంలో 730, చాకలిశేరిపల్లిలో 265 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ శంషొద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదయ్య, ఆయా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

డిండి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీలను పొందేందుకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎస్.తిర్పతయ్య ప్రజలకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బొగ్గుల దొన, ఖానాపూర్,దాసరినెమలిపూర్,పెద్దతండా,శక్రుతండాల్లో స్వీకరించి దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ఐ.శ్యామ్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

చందంపేట : ప్రజా పాలనలో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలలో ప్రజలు ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ రాములు కోరారు. ప్రజా పాలనలో భాగంగా మండలంలోని గుంటిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ రావు, ఆర్ఐ నజీర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరించాలి

మాడుగులపల్లి : గ్రామాల్లో ప్రజల వద్ద నుంచి అధికారులు సమన్వయంతో దరఖాస్తులు స్వీకరించాలని మిర్యాలగూడ ఆర్‌డీఓ చెన్నయ్య సూచించారు. మంగళవారం మండలంలోని చెరువుపల్లి, గుర్రప్పగూడెం, మాచినపల్లి, నారాయణ గూడెం గ్రామాల్లో ప్రజా పాలన కర్యాక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఆర్‌డీఓ చెన్నయ ప్రజా పాలన కార్యక్రమాన్ని అకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



చింతపల్లి : తక్కెళ్లపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ



నాగార్జునసాగర్ : మాట్లాడుతున్న మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్ వీరారెడ్డి



తిరుమలగిరి : పెద్దబావితండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి కృషి



చింతపల్లి : సమస్యను ఎమ్మెల్యే బాలునాయక్‌కు వివరిస్తున్న స్థానికులు

చింతపల్లి : నాగార్జునసాగర్ – హైదరాబాద్ హైవేకు ఇరువైపులా నిర్మాణంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మంగళవారం మాల్ వెంకటేశ్వరనగర్‌లో స్థానికులు, వ్యాపారస్తులు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసకుంటామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంతో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఎంపీపీ భవాని పవన్‌కుమార్, గోవర్ధన్, నగేశ్ పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

కొండమల్లేపల్లి : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వినాయకనగర్ కాలనీలో నిర్వహించిన లక్ష్మీగణపతి సరస్వతి దేవాలయ మొదటి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నర్సింహ, టీపీసీసీ నాయకులు సిరాజ్‌ఖాన్, సైదులు, కైసర్‌ఖాన్, సురేష్, ఎంపీటీసీ జగన్‌నాయక్, కోట్లగదీశ్, వెంకట్‌రెడ్డి, మల్లేశ్, శ్రీను, లాలునాయక్, ఖదీర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషిచేయాలి



విద్యార్థులకు డిక్షనరీలు, ప్లేట్లు అందజేస్తున్న ఎంఈఓ బాలాజీనాయక్

మిర్యాలగూడ : సమాజ భాగస్వామ్యంతోపాటు ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ విద్యాభివృద్ధికి దాతలుగా కృషిచేయడం అభినందనీయమని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వెంకటాద్రిపాలెం ఉపాధ్యాయుడు కొనకంచి వెంకటేశ్వర్లు రూ.25వేల తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ఇంగ్లీషు డిక్షనరీలు, భోజన ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే ఇంగ్లీషు డిక్షనరీలు, మధ్యాహ్న భోజన ప్లేట్లు అందించడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య, మండల నోడల్ అధికారి మంగ్యానాయక్, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సాంబశివరావు, పాఠశాల హెచ్‌ఎం సత్యపాల్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



బహుమతులు అందజేస్తున్న రాయపూడి భవాని

మిర్యాలగూడ టౌన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని వాసవి, వనిత, కుసుమాంబ క్లబ్‌ల రీజినల్ చైర్‌పర్సన్ రాయపూడి భవాని అన్నారు. మంగళవారం చైతన్యనగర్‌లో బోటింగ్ పార్క్ వద్ద జరిగిన ఆయా క్లబ్‌ల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించగా ప్రతిభ కలిగిన వారికి బహుమతుల ప్రదానోత్సవం చేశారు. ముందుగా పుచ్చకాయను కట్ చేసి నూతనసంవత్సర వేడుకలను జరుపుకున్నారు. అనంతరం శ్రీఉమామహేశ్వరిస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, లావణ్య, లక్ష్మి, రమాదేవి, లీలారాణి, పుష్పలత, ఇందిర, సిమ్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ, వనితా క్లబ్ సేవలు అభినందనీయం

నేరేడుచర్ల : వాసవీ, వనితా క్లబ్‌ల సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 54 మంది విద్యార్థులకు నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో రూ. 40 వేల విలువ గల స్టడీ చైర్స్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అమరారపు లలిత భారత్, రణపంగ నాగయ్య, వాసవీ, వనితా క్లబ్‌ల జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సభ్యులు అరుణకుమారి, భాగ్యలక్ష్మి, మహాలక్ష్మి, శోభ, శ్రీనివాస్‌రావు, శేఖర్, సైదయ్య, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్‌రావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు రత్నకుమారి, పద్మావతి, సైదులు, శౌరీ, వెంకటేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



మిర్యాలగూడ : టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి నాగమణి

పెద్దవూర : టీఎస్‌యూటీఎఫ్ సంవత్సర నూతన క్యాలెండర్‌ను మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు సయ్యద్‌మీయా మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి, ఉపాధ్యాయులు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, కృష్ణ, బ్యూలా, వజ్రమ్మ, వెంకటరమణ, నరేందర్, రాములు, చంద్రమణి పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బకల్‌వాడీ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డితో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు బదిలీలు, పదోన్నతులు, 317 జీవో బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు జి. వేదశ్రీ, కట్ల మధుసూదన్, ఉపాధ్యక్షులు ఎండీ సాజీద్‌అలీ పాల్గొన్నారు.

వేములపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో టీఎస్‌యుటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో బాలాజీనాయక్‌తో కలిసి ఎంపీపీ పుట్టల సునీత ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు నాగయ్య, కార్యదర్శి నగేష్‌నాయక్, నర్సింహా, కృష్ణయ్య, రవీందర్‌రెడ్డి, అనురాధా, యాదమ్మ, స్వర్ణ, జానకిరాములు, సైదానాయక్ పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కాంసాని చంద్రశేఖర్ అన్నారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి రఘువీర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు నోటు బుక్స్, పెన్నులు అందజే సి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రవణ్ కుమార్‌రెడ్డి, కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నోటుబుక్స్ అందజేస్తున్న చంద్రశేఖర్

పెట్రోల్ బంక్ ఎదుట బారులు



కొండమల్లేపల్లి : పెట్రోల్ బంక్ వద్ద బారులుదీరిన వాహనాలు



త్రిపురారం : ఇండియన్ పెట్రోల్ బంక్‌లో..

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పెట్రోల్ బంకులో వాహనాలతో నిండిపోయాయి. సోషల్ మీడియాలో మూడు నుంచి ఐదు రోజుల పాటు డీజిల్ ట్యాంకర్లు పెట్రోల్ ట్యాంకర్ల యజమానులు సమ్మె చేస్తున్నారని వదంతులు రావడంతో పెట్రోల్, డీజిల్ దొరకదని ముందు జాగ్రత్తతో ఒక్కసారిగా వాహనదారులు క్యూకట్టారు. కాగా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని అధికారులు కోరుతున్నారు.

త్రిపురారం : సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో మండలంలోని గ్రామాల నుంచి పెద్ద ఏత్తున వాహనదారులు, రైతులు పెట్రోల్, డీజిల్ కోసం మండల కేంద్రానికి చేరుకున్నారు. దీంతో మండలంలోని ఇండియన్ పెట్రోల్ బంక్‌లో మాత్రమే పెట్రోల్, డీజిల్ ఉందనే సమాచారంతో వాహనదారులు పెద్ద ఏత్తున ఏగబడ్డారు.

ఘనంగా రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



హాలియా : రఘువీర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



హాలియా : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పాదిల వెంకన్న ఆధ్వర్యంలో పట్టణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్రాన్, రాజశేఖర్, అజయ్‌కుమార్, కిరణ్, దావీద్, జాను తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, నాయకులు శ్రీను, రవి, సురేష్, సుబ్బయ్య, అజయ్, నరేష్, రాము పాల్గొన్నారు.



త్రిపురారం : రఘువీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న నాయకులు



పెద్దవూర : రఘువీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

హాలియా : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను హాలియా పట్టణంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపేందుకు మండల, మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నేతలు మంగళవారం హైదరాబాద్‌లోని రఘువీర్‌రెడ్డి నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి పాదిల కృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్టీసెల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సపావట్ పాండునాయక్, మజహార్ మొహినొద్దీన్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ పల్లి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పెద్దవూర : టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వెంపటి శ్రీనివాస్, బోయ రాంరెడ్డి, కోట నాగిరెడ్డి, సల్ల హనుమంతురెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్‌రెడ్డి, రంగారెడ్డి, నాగరాజు, రత్నం ఉన్నారు.



మిర్యాలగూడ : రక్తదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

త్రిపురారం : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను త్రిపురారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, జెడ్పీటీసీ భారతీ, జిల్లా మహిళ అధ్యక్షురాలు మాధవి, ఎంపీపీ గౌరవ సలహదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ నాయక్, రవి కుమార్, నరేష్, వెంకట్ రెడ్డి, జానయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని దక్షిణ మధ్య రైల్వే జోనల్ సభ్యుడు యరగాని నాగన్నగౌడ్ అన్నారు. మండలంలోని బూరుగడ్డ మాచవరంలో ఎంపీ నిధులు రూ.8 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ షేక్ సలీమారంజాన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఎన్‌డీసీఎంసీ వెంకటేశ్వర్లు, ఎంపీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

చింతపల్లి : మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లోని శ్రీ సంతోషిమాత దేవాలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ గోవర్ధన్, లక్ష్మణ్, నగేశ్ పాల్గొన్నారు.